ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం
వ్యవసాయ పరిశోధనా సంస్థ, రాజేంద్రనగర్
మెదక్ జిల్లా రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు
తేది 02.07.2014 (బుధవారం ఉదయం) వరకు

బులెటిన్ నెం.**XXV/51/**2014 తేది:27.06.2014

గడిచిన మూడు రోజులలో జిల్లాలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 37 నుండి 39 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 25 నుండి 26 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉన్నాయి. హైదరాబాదు వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం, రాబోవు ఐదు రోజులలో జిల్లాలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే సూచనలున్నాయి. నైరుతి దిశ నుండి గాలులు గంటకు 15-17 కి.మీ. వేగంతో వీయవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 25 నుండి 28 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 23 నుండి 25 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉండవచ్చును.

వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

- వర్షాధారపు పంటలైన ప్రత్తి, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ మరియు సోయాచిక్కుడు మొదలగు పంటల వర్షాధారపు పంటలను నేల పూర్తిగా తడిచిన తర్వాత అనగా 50-75 మి.మీ. వర్షపాతం నమోదైన తరువాత లేదా 15 సెం.మి. నేల తడిచిన తరువాతనే విత్తుకోవాలి.
- వర్షాధారపు పంటలను సరైన సమయంలో విత్తుకోడానికి విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు సేకరించుకోవాలి.
- తేలిక నేలల్లో ప్రత్తి మరియు సోయాచిక్కుడును వర్షాధార పంటలుగా సాగు చేయరాదు.
- క్రొత్త పండ్ల తోటలు పెట్టడానికి గుంతలు త్రవ్వుకోవాలి.

కూరగాయలు

- టమాట, వంగ మరియు మిరప నారుమళ్ళు పోసుకోవాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో బెండ, చిక్కుడు మరియు తీగజాతి కూరగాయలను విత్తుకోవాలి.

పశుపోషణ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు
  - గొర్రెలలో చిటుకు మరియు మసూచి వ్యాధులు సోకుటకు అనుకూలం
  - ఆవులు మరియు గేదెలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి,
  - ఆవులు మరియు ఆంబోతులలో జబ్బవాపు వ్యాధి,

  వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

సంచాలకులు

---

ప్రకటన :- సంచాలకులు, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం, వ్యవసాయ పరిశోధనా సంస్థ, రాజేంద్రనగర్. ఫోన్.నెం. 040 24016901.